సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం । 2 । జూన్ । 2026



శివయ్యకు అభిషేకాలు

జంగారెడ్డిగూడెం : నూకాలమ్మ ఆలయం లోని నర్మదా అమృత బాణ లింగేశ్వర స్వామి పంచలోహ ఉత్సవ లింగానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

మొక్కజొన్న పంట దగ్ధం

బుట్టాయగూడెం : జీలుగుమిల్లి మండలం సిలివారిగూడెంలో గొల్లపల్లి రవికి చెందిన 2 ఎకరాల మొక్కజొన్న పంట సోమవారం దగ్ధమైంది.



దేవస్థానం భూమి కౌలుకు వేలం

అత్తిలి : బల్లిపాడులోని మదనగోపాల స్వామి దేవస్థానం వ్యవసాయ భూమి కౌలుకు ఈనెల 9న బహిరంగ వేలం నిర్వహించనున్నారు.

న్యూస్‌లీల్

పోలీస్ పీజీఆర్ఎస్‌లో 20 ఫిర్యాదులు

బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ నయీం అస్మి

భీమవరం : భీమవరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎస్పీ అడ్వాన్స్ నయీం అస్మి 20 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆయా సమస్యలపై త్వరితగతిన స్పందించి నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కేవీఎస్ సత్య నారాయణ పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలకు 79 శాతం హాజరు

భీమవరం: జిల్లాలో సోమవారం నిర్వహించిన ఎస్ఎస్సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 79 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని డీఈఓ. ఈ.నారాయణ తెలిపారు. 2,990 మంది విద్యార్థులకు 2,373 మంది హాజరయ్యారన్నారు. అలాగే ఇంటర్మీడియెట్ (ఏసీఎంఎస్ ఎస్) పరీక్షకు 81 మందికి 68 మంది హాజరయ్యారన్నారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని నారాయణ తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు..

జిల్లాలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీలో భాగంగా ఫస్టియర్ జనరల్ పరీక్షకు 672 మందికి 571 మంది, సెకండియర్ పరీక్షకు 8 మందికి ఇద్దరు హాజరయ్యారని ఇంటర్మీడియెట్ జిల్లా విద్యాశాఖాధికారి జి.ప్రభాకర రావు తెలిపారు.

గుంటూరులో కృత్రిమ చేతుల అమరిక శిబిరం

భీమవరం (ప్రజాశంఖారవ): రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ ఇంటర్నేషనల్, ఎలీఏ-4 హ్యాండ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆగస్టు 2న గుంటూరులో మెగా కృత్రిమ చేతుల అమరిక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ సీహెచ్ నాగరాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. సుమారు రూ.30 వేల లబ్ధివైన అత్యాధునిక కృత్రిమ చేతులను ఉచితంగా అమరుస్తామన్నారు. జిల్లాకు చెందిన దివ్యాంగులు రిజిస్ట్రేషన్, మరిన్ని వివరాలకోసం రెడ్‌క్రాస్ భీమవరం కార్యాలయాన్ని లేదా మొబైల్ 79016 94488ను సంప్రదించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బద్రిరాజు, వైస్ చైర్మన్ వి.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

దగా డీఎస్సీపై యువత పోరు

- గళమెత్తిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- భీమవరంలో నిరసన
- కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేత

**భీమవరం: లక్షలాది ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అంటూ ఎన్నికల్లో హామీలిచ్చిన కూటమి నాయకులు మెగా డీఎస్సీ పేరుతో యువతను తీవ్రంగా దగా చేశారని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు మండిపడ్డారు. మెగా డీఎస్సీలో అక్రమాలు, అవినీతికి నిరసనగా సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ యువత పోరు పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా నిరుద్యోగభృతి మాట మర్చిపోగా డీఎస్సీ పేరుతో లక్షలాది మంది యువతకు తీవ్ర అన్యాయం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లకార్డులతో కూటమి ప్రభుత్వానిది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ, డీఎస్సీలో జరిగిన బారీ స్కామ్‌కు విద్యాశాఖ మంత్రి లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తక్షణం రాజీనామా చేయాలంటూ.. నినాదాలు చేశారు. చేతకాని ప్రభుత్వం నిర్వాకం వల్లే డీఎస్సీలో అక్రమాలు జరిగాయని, ర్యాంకర్స్‌ను పక్కన పెట్టి ఇష్టమొచ్చిన వారికి సోర్స్‌డ్ కోటా అంటూ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో చేరిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు, దగా పడ్డ డీఎస్సీ అభ్యర్థులు, ప్రజలు నిరసన ఆనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కలెక్టర్ సీహెచ్ నాగరాణికి అందజేశారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దిగవల్లి సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్, రాష్ట్ర కార్యదర్శి ద్వారంపూడి ప్రేమ్‌కిరణ్‌రెడ్డి, భీమవరం పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గాదిరాజు రామరాజు, భీమవరం, నరసాపురం, తణుకు, ఉండి, ఆచంట నియోజకవర్గాల అధ్యక్షులు దాయం ప్రకాష్, చిన మిల్లి చందు, కొత్తపల్లి చరణ్, సుబ్బు, సునీల్, దేవా రాజేష్, గంటి ప్రభు, పెనుమూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు

భీమవరం కలెక్టరేట్‌లో కలెక్టర్ నాగరాణికి వినతిపత్రం అందిస్తున్న సందీప్, నాయకులు

సీబీఐ విచారణకు డిమాండ్

జగనమోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో ఎటువంటి అనుమానాలు, అపోహలకు తావు లేకుండా ఒకేసారి 1.36 లక్షల ఉద్యోగాలు ఇస్తే.. డీఎస్సీ పేరుతో కూటమి ప్రభుత్వం 3.5 లక్షల మందికి పరీక్షలు నిర్వహించడంలో ఘోరంగా విఫలమైంది. పరీక్షల నిర్వహణలో జరిగిన అక్రమాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. సీబీఐతో విచారణ జరిపించాలి.

– గోపి జాన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి

స్పోర్ట్స్ కోటా ఎలా ఇస్తారు

డీఎస్సీ నిర్వహణలో స్పోర్ట్స్ కోటా అంటూ ప్రత్యేకంగా ప్రకటించలేదు. ఉద్యోగాలు ఇచ్చే సమయంలో స్పోర్ట్స్ కోటాలో 421 మందికి ఉద్యోగాలు ఎలా ఇస్తారు. జీఓలో పలుమార్లు మార్పు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చింది. ఎన్నికల హామీల మాదిరిగా నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తే ఊరుకోబోం. డీఎస్సీ అక్రమాలు సరిచేసే వరకూ ఉద్యమం చేస్తాం.

– అడ్డంకి ప్రసాద్, ఆకివీడు

న్యాయ విచారణ జరిపించాలి



మెగా డీఎస్సీలో అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి. డీఎస్సీ నియామకాలపై వారికి సోర్స్‌డ్ కోటా అంటూ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో చేరిన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకులు, దగా పడ్డ డీఎస్సీ అభ్యర్థులు, ప్రజలు నిరసన ఆనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

– చిరుగుపాటి సందీప్, వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు, భీమవరం

మెరిట్ లిస్టులు ప్రకటించాలి



లక్షలాది నిరుద్యోగుల జీవితాలకు సంబంధించిన డీఎస్సీ నిర్వహణలో పారదర్శకత లేకపోవడం దారుణం. మెరిట్ లిస్టులు బహిరంగంగా ప్రకటించకపోవడం, ఎంపికైన అభ్యర్థులకు మాత్రమే ఎస్ఎంఎస్‌లు పంపడం, కాల్ లెటర్స్ విషయంలో గందరగోళం అనుమానాలకు తావిస్తోంది. మెరిట్ లిస్టులు బహిరంగంగా ప్రకటించాలి.

– చినమల్లి చందు, నరసాపురం

194 అర్జీల స్వీకరణ

పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రజాశంఖారవ) : భీమవరం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో 194 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ సీహెచ్ నాగరాణి తెలిపారు. డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి ఎ.వెంకటలక్ష్మి కలెక్టరేట్ పరిపాలనాధికారి ఎన్.వెంకటేశ్వరరావుతో కలిసి ఆమె అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీకి నిర్ణీత గడువులోపు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పీజీఆర్ఎస్‌లో 156 దరఖాస్తులు, రెవెన్యూక్లినిక్‌లో 38 దరఖాస్తులు స్వీకరించారు.

రూ.96.77 కోట్ల పింఛన్ల పంపిణీ

జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కింద రూ.96.77 కోట్లు పంపిణీ చేసినట్లు కలెక్టర్ సీహెచ్ నాగరాణి తెలిపారు. భీమవరంలోని 16వ వార్డు అయ్యవారి పీఠంలో సోమవారం ఆమె లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. డీఆర్డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఆసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎ.రాంబాబు పాల్గొన్నారు.

7 నుంచి యోగాంధ్ర

భీమవరం (ప్రజాశంఖారవ): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో యోగాంధ్ర-2026 కార్యక్రమాలను ఈనెల 7 నుంచి 21 వరకు నిర్వహించనున్నామని కలెక్టర్ నాగరాణి తెలిపారు. కలెక్టరేట్ ఈ కార్యక్రమం నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. 13న నరసాపురం పలంధర రేవు ప్రాంగణంలో, 14న వానపల్లి పెనుగొండలో వానపల్లి కన్యకా పరమేశ్వరీ దేవస్థానం ప్రాంగణంలో 500 మందితో ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.

4 నుంచి 'బాబు వెన్నుపోటుకు రెండేళ్లు'

వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసనలు

భీమవరం: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 4 నుంచి 12 వరకు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబటి రాంబాబు, కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం భీమవరం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దినమిల్ల వెంకటరాయుడు నివాసంలో వెన్నుపోటుకు రెండేళ్లు బ్రోచర్ ఆవిష్కరణ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చారని వాటిని రెండేళ్లు గడిచినా అమలు చేయకపోవడంతో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 4న ఆన్ని మండల కేంద్రాలు, ప్రధాన కూడళ్లలో టీడీపీ మేనిఫెస్టో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సంతకాలు చేసిన బాండ్లు, పత్రికా ప్రకటన కాపీలను దహనం చేస్తామన్నారు. 8, 9వ తేదీల్లో నియోజకవర్గ కేంద్రాల్లో టౌన్‌హాల్ సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని, 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడమే గాక ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి ఇవ్వని హామీలను కూడా అనేకం చేపట్టారని, అయితే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ప్రజలను దగా చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి కళ్లు తెరిపించేందుకే వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కూటమికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జి దినమిల్ల వెంకటరాయుడు, పార్టీ నరసాపురం పార్లమెంట్ సమన్వయకర్త గూడూరి ఉమాబాల, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కోడే విజయలక్ష్మి, భీమవరం పట్టణాధ్యక్షుడు గాదిరాజు రామరాజు, ఇంటి సత్యనారాయణ, గంటూ రాహుల్, కనమూరు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో బ్రోచర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రులు అంబటి, కారుమూరి, నాయకులు

దువ్వలో కత్తులతో దాడి

తీవ్రంగా గాయపడిన సతీష్

తణుకు అర్బన్ : దువ్వ గ్రామంలోని మాంసం దుకాణం వద్ద తలెత్తిన తగాదాలో ఇద్దరు వ్యక్తులు కత్తులతో దాడులు చేసుకోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం రాత్రి జరిగిన ఈ దాడిలో గ్రామానికి చెందిన కోసూరి సతీష్, గాడ దానేశ్వరావులకు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిద్దరినీ తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఇద్దరూ చికెన్ దుకాణంలో మాంసం కొట్టేవారమని బాధితులు చెప్పగా, పాత క్షత్ర నేపథ్యంలోనే ఈ ఘర్షణ జరిగినట్టు తణుకు రూరల్ పోలీసులు చెబుతున్నారు. వరస్వరం ఇద్దరు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు తణుకు రూరల్ ఇన్‌చార్జి ఎస్సై జానా సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Wanted Teachers

Class	Posts	Qualifications
Pre - Primary	No.Of. Posts - 2	Graduation with Experience
Primary	English - 2 E.V.S. - 1	Experienced Graduates or Post Graduates
High School	Telugu - 1, English -2, Mathematics - 1, Physics -1 Chemistry -1, Biology - 1 Social Studies - 2	Experienced Post Graduates

B.Tech Graduates can also apply (* Note: Fluency in English is compulsory)
Mail Your Resume : angloindianschool@gmail.com / 9014 33 44 88
For More Details : -
Anglo Indian E.M. School
Subbaraopeta, Tadepalligudem, 08818-228900,9014334488

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రిక్ట్లీ కన్ఫిడెన్షియల్ రికవరీ బ్రాంచ్, పశ్చిమాన కార్యాలయం (ప్రాంగణం, బాలాజీ నగర్, సీతమ్మధార, విశాఖపట్నం)

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378
ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి వుంటే కోడు: 96669 09050.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు సంబంధించి యాచకులు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద తెలిపిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువన తెలిపిన తనఖా ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఏదున్నది ఎలా వున్నది అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి ప్రకారం విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నియమం నిబంధనలు దిగువ పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు : 1) శ్రీ చక్రధరావు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ చక్రధరావు అమృత రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ సూర్యల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి నెం. 2-22-310/242C, ఫ్లాట్ నెం.101, సిఆర్ఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, అల్లా గుట్ట సొసైటీ, చితేకి డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. మరొక చిరునామా : ఆర్ ఎన్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, నాల్గవ నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానిచెర్ల రోడ్, భీమవరం మండలం, భీమవరం-534 202, పశ్చిమగోదావరి జిల్లా. 2) శ్రీమతి చక్రధరావు కృష్ణవేణి, భర్త : వెంకట హరి కృష్ణం రాజు, ఫ్లాట్ నెం.403, కృష్ణ ప్రియ టవర్స్, నారాయణ సూర్యల్ పక్కన, ఆదర్శ్ నగర్, భీమవరం-534 201, పశ్చిమగోదావరి జిల్లా. మరొక చిరునామా : డి నెం.2-22-310/242C, ఫ్లాట్ నెం.101, సిఆర్ఎస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, అల్లా గుట్ట సొసైటీ, చితేకి డిగ్రీ కళాశాల దగ్గర, JNTU ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500 072. మరొక చిరునామా : ఆర్ ఎన్. నెం.579/1E, ఫ్లాట్ నెం.4, డి. నెం. 25-9-225, నాల్గవ నెం.29, ప్రకాష్ నగర్, గొల్లవానిచెర్ల రోడ్, భీమవరం మండలం, భీమవరం-534202, పశ్చిమగోదావరి జిల్లా.

డిమాండ్ నోటీసు తేదీ: 13.01.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.31,24,773/-

ప్రస్తుత బకాయి మొత్తం : తేదీ.26.05.2026 నాటికి రూ.38,35,576.80 + తేదీ.27.05.2026 నుంచి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (మునుపటి బకాయి మినహాయించిన తదుపరి).

స్థిరాస్తి వివరములు

శ్రీ చక్రధరావు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ చక్రధరావు అమృత రాజు గారు తనఖా ఉంచిన స్థిరాస్తి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6498/2018, తేదీ.24.10.2018 ఉమ్మడి సబ్-రిజిస్ట్రార్, భీమవరం నందు రిజిస్ట్రర్ చేయబడినది : అంబర్‌పేట్-534202, పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం S.R.O. పరిధి మరియు భీమవరం మున్సిపల్ పరిధిలో, గొల్లవాని తిప్పు రోడ్, ప్రకాష్ నగర్, వార్డు నెం.29, ఆర్ ఎస్ నెం. 579/1E నందు విస్తీర్ణం ఎ. 2-02 సెంట్లలోని విస్తీర్ణం 163.33 చ.గజములలోని ఫ్లాట్ నెం.4 తో ఉన్న స్థలం నందు కొత్తగా నిర్మించిన ఆరోపిత రూల్ గ్రౌండ్ ఫ్లోర్ భవనం డి నెం.25-9-225, ఎల్జీజీకేర్ నర్సింగ్ HSC నెం.061155 కి శ్రీ చక్రధరావు వెంకట హరి కృష్ణం రాజు, తండ్రి : శ్రీ చక్రధరావు అమృత రాజు గారికి చెందినది. దాఖ్‌ఖలీత్ నెం. 6498/2018, తేది.24.10.2018 ప్రకారం హద్దులు స్థలం హద్దులు: తూర్పు: 30 అడుల వెడల్పు రోడ్డు - 30'-00", దక్షిణం: ఫ్లాట్ నెం.15 లోని దంతలూరి లక్ష్మి గారి స్థలం - 49' - 00", పడమర: ఫ్లాట్ నెం.08 లోని దంతలూరి లక్ష్మి గారి స్థలం - 30'- 00", ఉత్తరం: ఫ్లాట్ నెం.03 లోని దంతలూరి సత్య నూర్యనారాయణ రాజు గారి స్థలం - 49'-00". తెలిసిన బకాయిలు మేరకు - లేవు-

రిజర్వు ధర : రూ.34,01,000/- ధరావత్తు : రూ.3,40,100/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 19-06-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 03-06-2026 నుండి తేది 18-06-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమిత నిబంధనలు :

(1) అమ్మకం యొక్క నమోదైన నియమిత నిబంధనలు దిగువన కొనుక్కు. సెక్యూర్డ్ క్రెడిటర్ ఆఫ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పొందాలి లేదా ఇంపరు ఇథర్ రేటుండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. నేరు వివరములు మరియు నాలో గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఏపెక్స్ ఆంధ్రా ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు బిడ్ పై సెల్ నెం. +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / ఎంబిటి స్టాంపు, ఫీజు పన్నులు మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, లేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: అర్హత గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలో PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు క్రెడిట్ ఇఎమ్.డి (Pre-Bid EMD) కను చేయవలెను.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నదో నందున మొత్తంపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సవరించిన బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించవలసి నందున మొత్తమును ఆదాయపు పన్ను డిపార్టుమెంట్ యొక్క చెలాన్ నెం. 16-బి నందు జమచేయవలసిన మరియు నందన ఒరిజినల్ TDS సర్టిఫికేటును బ్యాంక్ వారికి సమర్పించవలసిన. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేదీ: 26.05.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దళిత క్రైస్తవులను దళితులుగా గుర్తించాలి

ఐక్య వేదిక సభకు హాజరైన దళిత క్రైస్తవులు

దళిత క్రైస్తవుల ఐక్యవేదికలో ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్ పిలుపు

మాట్లాడుతున్న పీవీ సునీల్‌కుమార్

సాక్షి, భీమవరం: దళిత క్రైస్తవులను దళితులుగా గుర్తించి, దళితవాదులను వంచాయతీలుగా అభివృద్ధి చేసేందుకు రానున్న రోజుల్లో మద్దతు తెలుపాలని దళితులకు సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బేతని గరల్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో దళిత క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎవరినో కించపర్చేందుకో, మిమర్శించేందుకో భీమవరంలో సభను ఏర్పాటుచేయలేదని, రాష్ట్రవ్యాప్తంగా దళిత క్రైస్తవుల్లో ధైర్యం నింపేందుకు దళితులపై ఎక్కడ దాడి జరిగిందో, ఎక్కడ దళితులు ఆత్మరక్షణ కోసం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందో ఆ గడ్డమీదే ఏర్పాటుచేశామన్నారు. సమావేశం నిర్వహణకు అటుంకాలు కల్పించినా న్యాయస్థానం నుంచి అనుమతి తెచ్చుకున్నామన్నారు. పదేళ్లుగా ఉద్యోగాన్ని పణంగా పెట్టి దళితుల అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్నానని వివరించారు. దళితవాద వంచాయతీల వలన రాష్ట్రంలో నాలుగు వేల వంచాయతీలు వస్తాయని, నాలుగు వేల మంది సర్పంచులు, ఉపసర్పంచులు, 20 వేల మంది వార్డు సభ్యులు ఉంటారన్నారు. ఏటా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు రూ.20 వేల కోట్లు నుంచి రూ.8 వేల కోట్లు వస్తే దళిత వాదులు మనమే బాగు చేసుకునే వీలుంటుందన్నారు. ఆకివీడు పెదపేట వంటి ఘటనలకు ఆస్కారం ఉండదని, దాని కోసమే పోరాటం చేస్తున్నట్లు సునీల్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే మాజీ సీఎం జగన్ మాట ఇచ్చారని, తనకు తెలిసి కూటమి ప్రభుత్వం పరిశీలనలోనూ ఈ అంశం ఉందన్నారు. సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. క్రైస్తవ సమాజం భయంలో ఉందని, ఇటీవల తన తండ్రి కనిపాతే వారిలో ధైర్యం నింపేందుకు ఆయన్ను సమాధి చేస్తున్న దృశ్యాలను లైవ్‌లో చూపించాననన్నారు. ఎవర్లైనా వచ్చి పాలోలు తీసి తన క్యాప్ క్యాన్సిల్ చేసుకొమ్మని సవాల్ చేశారు. క్రైస్తవుడిని ఏ విధంగా గుర్తించాలనే విషయాన్ని సుప్రీంకోర్టు ఎక్కడా చెప్పలేదని, బాప్టిజం తీసుకున్న వారు మాత్రమే క్రైస్తవులుగా మారతారని హైకోర్టు స్పష్టం చేసిందన్నారు. రాష్ట్రంలో తహసీల్దార్లు, ఆర్డీఓలు, కలెక్టర్లకు ప్రత్యేక క్లాసులు పెట్టి క్యాస్ట్ సర్టిఫికేట్‌కు ప్రాపంచిక ఏమిటనేది తెలియజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు సునీల్‌కుమార్ తెలిపారు.

యూట్యూబర్ అవతారమెత్తారు

ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్ రెబ్బరు ఈ ప్రాంతానికి రెండిన ఒకరు యూట్యూ